---

||ప|| |అతడు| అమ్మ బ్రహ్మ దేవుడో కొంప ముంచినావురో... ఎంత గొప్ప సొగసురో ఏడ దాచినావురో...

పూల రెక్కలు కొన్ని తేనె చుక్కలు రంగరిస్తివో ఇలా బొమ్మ చేస్తివో...

అసలు భూలోకం ఇలాంటి సిరి చూసి ఉంటదా... కనక ఈ చిత్రం స్వర్గానికి చెంది ఉంటదా...

||చ|| |అతడు| కనురెప్పలు పడనప్పుడు కల కళ్లపడదుగా కనుకిప్పుడు ఎదరున్నది కల్లై పోదుగా

|ఆమె1| ఓహోహో..ఓహోహో.. || 2 ||

కనురెప్పలు పడనప్పుడు కల కళ్లపడదుగా కనుకిప్పుడు ఎదరున్నది కల్లై పోదుగా

|ఆమె2| ఒకటై చిన్నా పెద్దా అంతా చుట్టూ చేరండి... కథకై ఆటాడించే చోద్యం చూడండి

|ఆమె1| చంద్రుళ్లో కుందేలు సందెల్లో అందాలు మన ముంగిట్లో కథాకళి ఆడేనా

|అతడు| అసలు భూలోకం ఇలాంటి సిరి చూసి ఉంటదా కనక ఈ చిత్రం స్వర్గానికి చెంది ఉంటదా

||అమ్మ బ్రహ్మ దేవుడో|| .

||చ|| |ఆమె1| మహా గొప్పగ మురిపించగ సరికొత్త సంగతి తల తిప్పగ మనసొప్పక నిలిచే జాబిలి

ఒహోహో..ఒహోహో.. || 2 ||

|అతడు| మహా గొప్పగ మురిపించగ సరికొత్త సంగతి తల తిప్పగ మనసొప్పక నిలిచే జాబిలి

|ఆమె2| అప్నా తనామనా కదం తొక్కే పదానా కప్నా తనా మనా తేడా లేదోయ్ నా

|ఆమె1| తందానా తాళానా కిందైనా మీదైనా తలవంచేనా తెల్లారులూ తిల్లానా

|అతడు| అసలు భూలోకం ఇలాంటి సిరి చూసి ఉంటదా కనక ఈ చిత్రం స్వర్గానికి చెంది ఉంటదా

||అమ్మ బ్రహ్మ దేవుడో||



Contributed By: Pradeep Saketh